13వ పాఠం  జూన్ 18-24

# ఐగుప్తులో ఇశ్రాయేలు

**సబ్బాతు మధ్యాహ్నము  జూన్ 18**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : ఆది 46; రోమా 10:12,13; ఆది 47, 48; అపో.కా.3:25,26; 49; ఫిలిప్పీ 2:10; ఆది 49:29-50:21.**

**కంఠతవచనము : "ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశమందలి గోషెను ప్రదేశములో నివసించిరి. అందులో వారు ఆస్తి సంపాదించుకొని సంతానాన్ని వృద్ధి పొంది మిగుల విస్తరించింది" (ఆది 41:27).**

యాకోబు తన చివరి సంవత్సరాలలో యోసేపుతో కలిసి జీవించినట్లు ఆదికాండము వివరించుచున్నది. మనము యాకోబు (ఇశ్రాయేలు) ఐగుప్తులో జీవించుట కొరకు కానానును విడిచివెళ్ళి పోవడం చూస్తున్నాము. (ఆది 46:40,47) యాకోబు అక్కడ మరణిస్తాడు (ఆది 49:29-50:21). ఐగుప్తులో వారు జీవించాలని వెళ్ళినప్పటికి, భవిష్యత్తులో వాగ్దాన భూమికి తిరిగి వెళ్ళాలనే ఆలోచన వారిలో చాలా బలముగానే ఉన్నది (ఆది 50:22-26).

యాకోబు ఐగుప్తులోనికి ప్రవేశించగానే యాకోబు ఫరోను దీవించెను (ఆది 47:7-10). ఆ విధముగా చేయుట ద్వారా భూమి యందున్న సకల దేశములు నీవలన ఆశీర్వదింపబడెనని అబ్రహామునకు దేవుడిచ్చిన వాగ్దానము కొంతవరకైనా నెరవేరియున్నది. (ఆది 12:3) అటు తరువాత యాకోబు మరణించుటకు సమయము ఆసన్నమగుచుండగా యోసేపు యొక్క కుమారులను దీవించెను (ఆది 48) యాకోబు తన సొంత కూమారులను కూడా ఒక్కొక్కరిని దీవించుచున్న సమయములో (ఆది 49:1-28) వారు భవిష్యత్తులో ఏర్పడబోవు ఇశ్రాయేలీయుల యొక్క 12 గోత్రములను గురించి మనస్సుకు నాటుకునే విధముగా ఆసక్తికరమైన విషయాలను ముందుగానే చెప్పెను (ఆది 49:1-27).

వాస్తవానికి ఇశ్రాయేలు పరదేశిగా ఐగుప్తులో జీవించుచున్నను ఏదో ఒక దినమున వారు వాగ్దాన భూమిలోనికి ప్రవేశించాలనే నిరీక్షణతో కూడిన ఒత్తిడి వారిలో ఉండెడిది. ఇశ్రాయేలు జనాంగము ఐగుప్తులో జీవించుచున్న సమాచారముతో ఆదికాండ గ్రంథము ముగింపునకు వచ్చినను, యోసేపు యొక్క చివరి మాటలలో కొన్ని మాటలు వేరొక స్థలమును గూర్చి సూచించుచున్నవి".

"యోసేపు తన సహోదరులను చూచి నేను చనిపోవుచున్నాను. దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చి, యీ దేశములో నుండి తాను అబ్రహాము ఇస్సాకు,

యాకోబులతో ప్రమాణము చేసి యిచ్చిన దేశమునకు మిమ్మును తీసికొని పోవునని చెప్పెను" (ఆది 50:24).

– జూన్ 25, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **జూన్ 19**

## యాకోబు యోసేపు యొద్దకు వెళ్లెను

**ఆది 46 చదువుడి. కానాను నుండి యాకోబు వెళ్ళిపోవుటలో ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?**

..............................................................................................

యాకోబు కానానులో ఉన్న తన నివాసమును విడిచి వెళ్ళినపుడు అతడు గొప్ప నిరీక్షణతో వెళ్ళాడు. అతడు ఎన్నడు ఆకలిగొనడు అని అతనికి ఇవ్వబడిన వాగ్దానమును బట్టి యోసేపు బ్రతికి ఉన్నాడనే శుభవార్తను బట్టి అతనిని చూడాలనే కోరిక బలముగా ఉండుట వలనను యాకోబు వాగ్దాన భూమిని విడిచి వెళ్ళవలసిన అవసరము ఏర్పడినది. అబ్రహాము కూడా ఇదే రీతిలో తన గృహమును విడిచి వాగ్దాన భూమివైపు వెళ్ళినట్లు ఇంచుమించు అటువంటి అనుభవమే యాకోబునకు కానానును విడిచి పెట్టి వెళ్ళుటలో కలిగింది. అబ్రహామును ఒక గొప్ప జనముగా చేయుదునని దేవుడు చేసిన వాగ్దానము వంటి వాగ్దానమును దేవుడు యాకోబునకు కూడా చేసాడు (ఆది 46:3ను ఆది 12:2తో పోల్చి చూడుడి) ఇక్కడ దేవుడు యాకోబునకిచ్చిన పిలుపు, దేవుడు అబ్రహాముతో చేసిన నిబంధనను గుర్తు చేస్తున్నది. ఈ రెండు సందర్భాలలో కూడా భయపడకుము (ఆది 46:3) అని అవే మాటలను దేవుడు తిరిగి హామీగా ఇవ్వడం జరిగింది. (ఆది 46:3ను ఆది 15:1తో పోల్చి చూడుడి) హామీగా ఇవ్వబడిన ఆ మాటలలో భవిష్యత్తునకు సంబంధించిన ఒక మహోన్నతమైన వాగ్దానము కనిపించుచున్నది.

ఐగుప్తునకు వెళ్ళిన ఇశ్రాయేలు (యాకోబు) యొక్క కుమారులు మరియు ఒక కుమార్తె యొక్క పేర్లతో అనేక వివరాలు గల ఒక జాబితా సిద్ధము చేయబడెను (ఆది 46:7) ఈ జాబితాను చూచినపుడు, అబ్రహామునకు సంతానము కలుగకముందే అనేక జనములకు తండ్రివగుదువని చేసిన వాగ్దానము నెరవేరుచున్నట్లు గుర్తుకువస్తుంది. 70 మంది అనే సంఖ్యలో యాకోబు యొక్క మిగిలిన సంతానముతో కలుపుకొని అందులో యాకోబు, యోసేపు మరియు యోసేపు యొక్క ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అదొక సంపూర్ణతకు సూచనగా ఉన్నది. ఐగుప్తునకు వెళ్ళిన ఇశ్రాయేలందరు (యాకోబు సంతానమందరు) 70 మందిగా గుర్తింపబడెను. ఈ 'డెబ్బది' అనబడే సంఖ్య ఆనాటి కాలములో ఉన్న 70 దేశాలయొక్క భవిష్యత్తు యాకోబు చేసిన ఆ ప్రయాణము నిర్ణయించనైయున్నది.

ఈ సత్యము ఎక్కువ వివరముగా అనేక సంవత్సరముల తరువాత అనగా సిలువ తరువాత రక్షణ ప్రణాళిక పరిపూర్ణముగా బయలుపర్చబడుట ద్వారా అబ్రహాము యొక్క సంతానమునకు మాత్రమే కాకుండా ప్రపంచములో అన్నిచోట్ల ఉన్న మానవ జాతియావత్తుకు అది చెందుతుందని విశదమగుచున్నది.

ఇంకొక విధముగా చెప్పాలంటే అబ్రహాము సంతానమునకు సంబంధించిన వృత్తాంతములు ఎంత ఆసక్తిని కలిగించినప్పటికి, వాటి నుండి మనము ఎన్ని ఆధ్యాత్మిక పాఠములను స్వీకరించినప్పటికి అవి దేవుని వాక్యములో భాగముగా ఎందుకున్నవని ఆలోచించినప్పుడు అవన్నియు రక్షణ చరిత్రలోను దేవుని యొక్క రక్షణ ప్రణాళికలోను భాగమైయుంది. పాపము వలన పతనమైన ఈ భూమి మీదున్న అన్ని జనములకు (అబ్రహాము సంతానమునకు మాత్రమే కాకుండా) రక్షణ కలిగేవిధముగా దేవుడు ఏర్పాటు చేశాడు. అందువలననే ఈవిధముగా అంటున్నాడు.

"యూదుడని, గ్రీసు దేశస్థుడని బేధములేదు. ఒక్క ప్రభువే అందరికి ప్రభువై యుండి తనకు ప్రార్ధన చేయువారందరి యెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు. ఎందుకనగా – ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:12,13).

**పౌలు పైన చెప్పిన వాక్యములనుబట్టి సువార్త విశ్వమంతటికి వర్తిస్తుంది కాబట్టి ఒక సంఘముగా ఆ సువార్తను ప్రచురించి వ్యాప్తి చేయుటకు ఏమి చేయాలి?**

సోమవారం జూన్ 20

## యాకోబు ఐగుప్తులో స్థిరపడెను

యోసేపు ఐగుప్తులో జీవించుచున్నాడని తెలిసిన తరువాత కూడా, యాకోబునకు రాత్రి దర్శనములను దేవుడిచ్చాడు (ఆది 46:2) ఆ దర్శనములో యాకోబును తాను, నివసించుచున్న స్థలమును విడిచి వెళ్ళమని చెప్పెను. యాకోబు వాగ్దాన భూమికి చెందిన అన్ని స్థలములను విడిచిపెట్టి ఐగుప్తునకు వెళ్ళెను. కొంత కాలము తరువాత దేవుని ప్రజలు అదే ఐగుప్తునకు వెళ్ళకూడదని నిర్ణయింపబడినది (ద్వితియో 17:16).

**ఆది 47 చదువుడి. ఈ వివరాలలో ఏ ఆధ్యాత్మిక సత్యాలను, నియమాలను మనము కనుగొనగలము?**

..........................................................................................

"యోసేపు తన సోదరులలో 5 తీసుకొని ఫరో యొద్దకు వెళ్ళి, భవిష్యత్తులో వారి గృహమును ఏర్పాటు చేసుకొనుటకు అవసరమైన భూమిని ఫరో ఇస్తానని సమ్మతించిన భూమిని అడిగి తీసుకొనుటకు వెళ్ళిరి. ఫరో చక్రవర్తికి తన ప్రధానమంత్రి యెడల ఉన్న కృతజ్ఞతను బట్టి వారికి ఆయన పరిపాలన క్రింద కొన్ని హోదాలను కల్పించవచ్చును. అయితే యోసేపు యెహోవా దేవుని నిజ ఆరాధికుడుగా, తన సోదరులను విగ్రహారాధనకు

నడిపించే హోదాలకు సంబంధించిన శోధనలో పడకుండా నిలువరించుటకు, వారితో ముందుగానే మాట్లాడి, చక్రవర్తి వారి వృత్తిని గూర్చి ప్రశ్నించినపుడు నిష్కపటమైన జవాబు ఇవ్వమని సలహా ఇచ్చెను. ఆ సలహాను యాకోబు కుమారులు పాటించుటయే గాకు, వారు స్వల్ప కాలము మాత్రమే ఆ ప్రాంతములో జీవించుటకు వచ్చెననియు తిరిగి వారి దేశమునకు వెళ్ళిపోయే స్వేచ్ఛను కలిగియుంటారని వారు గ్రహించారు. రాజు వారికి నివాస స్థలమును సారవంతమైన గోషెను దేశములో అనుగ్రహించెను" –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 233.

ఆ దేశస్తుల మధ్య స్వల్ప కాలము జీవించుటకు వచ్చిన ఈ పరదేశులు యాచకులుగా మారకుండునట్లు ఫరో చాలా తెలివిగా వ్యవహరించాడు. "వారి వృత్తి ఏమిటని" ఆయన వారిని అడిగెను. వారి వృత్తిని గురించి తెలుసుకొనుట ద్వారా నూతన పరిసరాలలోను ఆ వాతావరణములోను వారు ఏవిధముగా సుఖముగా సర్దుబాటు చేసుకొనగలరో రాజుకు తెలుస్తుంది. (ఆది 47:3) యోసేపు యొక్క సోదరులకున్న నైపుణ్యతను రాజు ఉపయోగించుకొనుటకు తన ఆసక్తిని కనుపర్చాడు. వారిలో ప్రజ్ఞ గల వారిని ఆయన పెంపుడు జంతువుల మందల మీద అధిపతులుగా నియమించమని కూడా చెప్పెను (ఆది 47:6).

పరదేశియైన యాకోబు అపరిచితుడు మరియు ఆ దేశ నాయకుడి కన్నా (రాజు) తక్కువవాడైనప్పటికి (క్రింద స్థాయి వాడైనప్పటికి) ఈ వాక్యము సెలవిచ్చినట్లు "యాకోబు ఫరోను దీవించును" (ఆది 47:7) క్రిందిస్థాయివాడైన పరదేశి శక్తివంతమైన ఐగుప్తు సామ్రాజ్యము పాలించుచున్న చక్రవర్తిని దీవించడమా? అది ఎలా జరిగింది?

ఇక్కడ వాడబడిన క్రియా పదము "అమద్ లిఫిన్ని" (ముందు నిలువబడిన (ఆది 47:7) అనే మాటలు సామాన్యముగా యాజకత్వపు సేవ చేసే సందర్భములో వాడే మాట అది (లేవి 14:11) పురాతన ఐగుప్తులో ఫరోకు "ప్రధాన యాజకుడు" అనే హోదాఉన్నది. అనగా ఆధ్యాత్మిక భావముతో చూచినచో ఐగుప్తు దేశపు ప్రధాన యాజకునికున్న హోదా కన్నా యాకోబు ఇంకా ఎక్కువ స్థాయి గల ప్రధాన యాజకుని హోదా అనగా రాజైన ఫరో కన్నా హెచ్చు హోదా కలిగియున్నది.

**మన జీవితములో ఏ స్థితిలో ఉన్నప్పటికి మనము పిలువబడిన ప్రకారము "ఏర్పర్చబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు" (1పేతురు 2:9)? మన విశ్వాసము మీద పెట్టిన బాధ్యత ఏమిటి?**

మంగళవారం జూన్ 21

## యోసేపు యొక్క కుమారులను యాకోబు దీవించెను

యాకోబు మరణమును సమీపించుచుండగా అతడు ముందుగా వెళ్ళిన చోటు బేతేలు

యొద్దకు అతని తలంపులు వెళ్ళినవి (ఆది 35:1-15) దేవుడు అబ్రహాము చేసిన వాగ్దానమును (ఆది 17:8) అక్కడ అదే వాగ్దానమును తిరిగి యాకోబుతో చేసి ఆ వాగ్దాన దేశమును "నీకు నిత్య స్వాస్థ్యముగా ఇచ్చెదనని దేవుడు సెలవిచ్చెను" (ఆది 48:4) అందుచేత వాగ్దాన భూమికి సంబంధించిన తలంపులు మరియు అతనిలో ఉన్న నిరీక్షణ అతనికి ఓదార్పును కలుగజేయుచున్నది. ఆ సమయములో యాకోబు యోసేపుకు పుట్టిన ఇద్దరు కుమారుల వైపు తిరిగి భవిష్యత్తులో తన సంతానమునకు వాగ్దాన దేశమును అనుగ్రహిస్తానని దేవుడు చేసిన వాగ్దానమును తన మనస్సులో పెట్టుకొని వారిరువురిని దీవించెను.

**ఆది 48 చదువుడి. ఆ సమయములో అక్కడ తన యొక్క మనవళ్ళను మాని యోసేపు కుమారులనే యాకోబు ఎందుకు దీవించెను?**

............................................................................................................

యాకోబు తన మనుమలందరిలోను యోసేపు యొక్క ఇద్దరు కుమారులైన మనష్షే, ఎఫ్రాయిములను మాత్రమే దీవించెను. వారు ఆవిధముగా మనుమలు హోదా నుండి కుమారుల హోదాకు హెచ్చించబడ్డారు (ఆది 48) వారిలో మొదటివాడైన మనష్షే కంటె రెండవవాడైన ఎఫ్రాయీముకు అగ్రగణ్యత్వము యిచ్చెను. వారిని దీవించినప్పటికి ప్రధానముగా యాకోబు మనస్సంతా యోసేపు మీదనే ఉంది (ఆది 48:15).

"ఇక్కడ చూస్తున్న వ్యక్తిగత సాక్ష్యములో వారి యెడల గత కాలములో దేవుడు చూపించిన విశ్వాస్యత వారి భవిష్యత్తుకు సంబంధించిన దేవుని యొక్క వాగ్దానమును చూస్తున్నాము. వారిని సంరక్షించి మరియు ఆహారమును అనుగ్రహించిన అబ్రహాము దేవుడు మరియు ఇస్సాకు దేవునే యాకోబు ప్రస్తావిస్తూ (ఆది 48:5) ఆ దేవుడే సమస్త దుర్నీతి నుండి నన్ను విమోచించెను" అని తన వ్యక్తిగత సాక్ష్యమిస్తున్నాడు (ఆది 48:16). అదే దేవుడు అతనితో బేతేలులో మాట్లాడినట్లు తన మనస్సులో అప్పటికి ఉన్నది (ఆది 31:13). మరియు ఆ దేవుడే అతని పేరును "యాకోబు" నుండి ఇశ్రాయేలుగా మార్చిన విషయాన్ని కూడా జ్ఞాపకము చేసుకున్నాడు (ఆది 32:26-29).

దేవుడు కీడును మేలుగా మార్చిన అనుభవములను యాకోబు జ్ఞాపకము చేసుకొనుట ద్వారా అదే దేవుడు అతనిని మరియు యోసేపును కాపాడినట్లు తన మనుమలను కాపాడుననే నిరీక్షణ అతనిలో కనిపించుచున్నను అదే సమయములో తన వారసులు వాగ్దాన దేశమైన కానానుకు ఎప్పుడు తిరిగి వెళ్ళెదరో అనే భావము తన మనస్సులో స్పష్టముగా ఉన్నది. యాకోబులో ఆ నిరీక్షణ చాలా స్పష్టముగా ఉన్నట్లు అతడు షెకెమును జ్ఞాపకము చేసుకొనెను (ఆది 48:21). అది యాకోబు కొనిన స్థలము (ఆది 33:19). అక్కడ యోసేపు యొక్క ఎముకలు పాతి పెట్టబడును (యెహోషువ 24:32). తరువాత ఆ పొలమును ఇశ్రాయేలు గోత్రములకు పంచి పెట్టబడును. (యెహోషువ 24:1) ఇన్ని జ్ఞాపకములు తన మనస్సులో ఉన్నను "సమస్త వంశములు నీయందు ఆశీర్వదింపబడును (ఆది 12:3) అనెడి దేవుని వాగ్దానములను యాకోబు తన మనస్సులో పెట్టుకున్నాడు.

**అపొ.కా.3:25,26 చదువుడి. పేతురు ప్రకారము ఆది 12:3లోని వాగ్దానము ఏవిధముగా నెరవేరినది? మనము ఆ దీవెనను ఏవిధంగా పొందుదుము?**

బుధవారం జూన్ 22

## యాకోబు తన కుమారులను దీవించెను

**ఆది 49:1-28 చదువుడి. యాకోబు తన కుమారులపై ఇచ్చిన దీవెనల యొక్క ఆత్మీయ ప్రాముఖ్యత ఏమిటి?**

ప్రవచనములను మించి, ఇశ్రాయేలు గోత్రముల యొక్క చరిత్రలో యాకోబు రక్షణ యొక్క నిరీక్షణయైన మెస్సియాను చూస్తున్నాడు. ఆ నిరీక్షణకు సంబంధించి యాకోబు "అంత్యదినములలో" (ఆది 49:1) అని తన మాటను తెలియజేయుచున్నాడు. అంత్యదినములలో అనేక వాడుక పదములు రాజైన మెస్సియా యొక్క రాకడకు సూచనగా ఉన్నది (యెషయ 2:2; దానియేలు 10:14).

ప్రతి మనుష్యుని యొక్క భవిష్యత్తుకు సంబంధించిన విషయాలు వారికి చెందిన వాక్యములలో పొందుపరచబడినవి. ఇవన్నీ ముందే నిర్ణయింపబడిన వాళ్ళ గతిని సూచించుట లేదు గాని అనగా దేవుడు ఆవిధముగా ఒక్కొక్కరి యెడల ఆయన చిత్తము చొప్పున నిర్ణయించబడెను గనుక వారికి ఏమి ఎదురవుచున్నదో దానిని ఎదుర్కొనడం తప్పదు అనే ధోరణిలో కాకుండా వారి జీవితాలలో జరిగిన ఆ సంఘటనలు వారి గుణములకు సంబంధించినవి, వారి పిల్లలకు సంక్రమిస్తాయి. ఉదాహరణకు ఒకడు ఒక నిరపరాధిని చంపునని దేవునికి తెలుసు అనేది ఒక విషయమైతే, ఆ హంతకుడు ఒక నిరపరాధిని దేవుని చిత్త ప్రకారము చంపుతాడు అనడం వేరొక విషయం.

**ఆది 49:8-12 చదువుడి. ఇక్కడ ఇవ్వబడిన ప్రవచనము ఏమిటి? అది ఎందువలన ప్రాముఖ్యము?**

..............................................................................................................

మానవుని స్వేచ్ఛా చిత్తము దేవునికి భవిష్యత్తు తెలియుట మరియు యూదా ద్వారా మెస్సీయా రాబోవుచున్నాడని దేవుడే ఏర్పాటు చేసియున్నాడు. ఇవన్నియు నిజమే. యూదా కొదమ సింహమునకు పోల్చబడును. (ఆది 49:8-12) ఆ పోలికను బట్టి యూదాలో రాజత్వము కలదనియు మరియు అతడు స్తుతింపబడును అని తెలుస్తున్నది. యూదా ద్వారా రాజైన దావీదు పుట్టుటయే గాక షిలోహు వచ్చును అనగా "షాలోమ్" సమాధానము తెచ్చును (యెషయ 9:6,7) మరియు ప్రజలు అతనికి విధేయులై యుందురు (ఆది 49:10).

యూదులు ఈ సమాచారము రాబోవు మెస్సియాకు చెందిన ప్రవచనముగా చూస్తున్నారు. క్రైస్తవులు కూడా ఈ వాక్యములు యేసును సూచించుచున్నట్లు గుర్తించారు. ఆయన నామములోనికి జనులందరు సమావేశమయ్యెదరు (ఆది 49:10). ఇది యేసును గూర్చిన

నూతన నిబంధన వాగ్దానమైయున్నది. "ప్రతి వాని మోకాలును యేసు నామమున వంగును" (ఫిలిప్పి 2:10) ఇది పాతనిబంధనలో ఉన్న దానిని సూచించుచున్నది.

"సింహము అరణ్యరాజుగా, యూదా గోత్రమునకు సరిపడే చిహ్నము ఈ గోత్రము నుండే దావీదు వచ్చియున్నాడు. దావీదు నుండి అతని కుమారుడైన షిలోహు వచ్చాడు. షిలోహు యూదా గోత్రము నిజమైన సింహమైయున్నాడు. ఈ సింహమునకు శక్తులన్ని చివరకు వంగి నమస్కారము చేయును. ప్రజలందరు ఆయనకు మ్రొక్కెదరు" -ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 2630.

**జనులందరు యేసునకు నమస్కారము చేయకముందు ఇప్పుడు మనము యేసుకు ఎందుకు నమస్కారము చేయవలసి యున్నాము?**

గురువారం జూన్ 23

## వాగ్దాన భూమి కొరకు నిరీక్షణ

**ఆది 49:29; 50:21 చదువుడి. ఆదికాండము పుస్తకము ముగింపుతో నిరీక్షణకు సంబంధించి కనుగొనిన గొప్ప అంశాలేమిటి?**

........................................................................................................

ఆదికాండము గ్రంథము యొక్క ముగింపులో నిరీక్షణతో నిండియున్న మూడు సంఘటనలున్నవి.

మొదటిది : ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలోనికి తిరిగి వస్తారనే ఒక నిరీక్షణ ఉన్నది. యాకోబు యొక్క మరణము, యోసేపు యొక్క మరణము ఈ రెండు సంఘటనలు వాగ్దాన భూమిలోనికి ప్రవేశించే అవకాశమును ఆదికాండము పుస్తకములో వ్రాసి మోషే వివరించుచున్నాడు. యాకోబు తన కుమారులను దీవించిన వెంటనే మరియు ఇశ్రాయేలు పన్నెండు గోత్రముల భవిష్యత్తు ఏమైయుంటుందో అని వివరించే ప్రవచనాలు యాకోబు చెప్పాడు.(ఆది 49:28) యాకోబు తన మరణము సమీపిస్తుందని తెలుసుకొని, అతను మరణించిన తరువాత అతనిని "శారా"ను పాతిపెట్టిన కానాను దేశములోని మక్పేలా పొలములో ఉన్న గుహలో పాతిపెట్టమని తన కుమారులకు చెప్పెను (ఆది 49:29-31). కానాను వైపు వెళ్ళు సమాధి కార్యములో భాగముగా ఉండే యాత్ర అనేక వందల సంవత్సరాల తరువాత ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయుల నిర్గమమునకు సూచనగా ఉన్నది.

రెండవది : దేవుడు కీడును మేలుగా మార్చగలడనే నిరీక్షణ కలిగియుండుట, యాకోబు యొక్క మరణము తరువాత భూస్థాపన కార్యక్రమములో యోసేపు యొక్క సోదరులు వారి భవిష్యత్తు విషయమై ఆందోళన చెందారు. ఇప్పుడు యోసేపు వారి మీద కక్షసాధిస్తాడని భయపడ్డారు. అతనికి దాసులుగా ఉండుటకు సంసిద్ధతను తెలియపర్చారు. (ఆది 50:18). ఈ విధమైన ప్రవర్తన, యోసేపునకు కలిగిన కలల

యొక్క నెరవేర్పుగావున్నది. యోసేపు వారికి మరొకసారి అభయమిచ్చి "భయపడకుడి" అని చెప్పెను (ఆది 50:19). ఆ మాటలు భవిష్యత్తును సూచించుచున్నవి (ఆది 15:1). అవును వారు అతని మీద చెడును తల పెట్టారు. కాబట్టి దానిని వారి యెడల దేవుడు మేలుగా మార్చెను. (ఆది 50:20) అటు తరువాత జరిగిన సంఘటనలు రక్షణవైపు తిరిగినవి. (ఆది 50:19-21ని ఆది 45:5, 7-9తో పోల్చి చూడుడి). అనగా అనేక విధాలుగా మానవులు అపజయము పొందినను, దేవుని అనుగ్రహము వాటన్నిటిని త్రోసివేసి ఆయన చిత్తము నెరవేరునట్లు చేయును.

మూడవది : పతనమైన మానవ జాతిని దేవుడు రక్షిస్తాడనే నిరీక్షణ ఉన్నది. ఆదికాండము గ్రంథములోని వాక్యములో యోసేపు మరణము గూర్చి చెప్పబడినది. అయితే అది కేవలము అతని మరణము గూర్చి మాత్రమే కాదు గాని యాకోబు తన మృత దేహమును పూడ్చి పెట్టవద్దని చెప్పుట ద్వారా, భవిష్యత్తులో దేవుడు వారిని తప్పనిసరిగా దర్శించినపుడు అతని దేహములోని ఎముకలను వారి వెంట తీసుకొని వెళ్ళి వాటిని వాగ్దానభూమిలో పాతి పెట్టమని చెప్పుట ద్వారా (ఆది 50:25) (ఆవిధముగా వారు చాలా కాలము తరువాత చేసారు) కానానులోని వాగ్దాన భూమికి సంబంధించిన నిరీక్షణ సజీవముగా ఉందని యోసేపు యొక్క మాటల ద్వారా బయలుపర్చబడుచున్నది. రక్షణ భాగ్యము, తిరిగి పూర్వస్థితికి (పాపము ప్రవేశించకముందున్న స్థితికి) చేరుకోవడము, ఒక నూతన యెరూషలేము ఒక నూతన ఆకాశము ఒక నూతన భూమి వీటన్నిటికి వాగ్దాన దేశమైన కానాను సూచనగా ఉన్నది. ఇవన్నియు "షిలోహు" సమాధాకర్తయైన మరణము ద్వారా మనకు సాధ్యము కాబోవుచున్నవి.

**ప్రకటన 21:1-4 చదువుడి. మనకున్న గొప్ప నిరీక్షణను ఈ వాక్యములు ఏవిదముగా మనకు ప్రాతినిధ్యము వహించుచున్నది. ఈ వాగ్దానము లేని యెడల మనకు మరణము తప్ప మిగిలేదేమిటి?**

**శుక్రవారం** **జూన్ 24**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 233-240.

"యోసేపు మరియు అతని సహోదరులు" చదువుడి. యోసేపు యొక్క జీవితము క్రీస్తు జీవితమునకు ఉదాహరణగా ఉన్నది. యోసేపు యెడల వారికున్న అసూయ వలన అతని సోదరులు ఒక బానిసగా అతనిని అమ్మివేసారు. వారికంటే యోసేపు గొప్పవాడు కాకుండా నిలువరించుటకు వారా విధముగా అతని యెడల ప్రవర్తించారు. అతనిని ఐగుప్తు దేశమునకు కొనిపోయినపుడు, అతని కలల ద్వారా వారికి ఇక ఎటువంటి విసుగు ఉండదనియు, అతడు కనిన కలలు నెరవేరుటకు అతడే ఉండనుకున్నారు. దేనినైతే అడ్డుకోవాలని చూసారో దానినే దేవుడు వెలుగులోనికి తెచ్చాడు. యూదయ

యాజకులు, యూదా మత పెద్దలు క్రీస్తు అంటే ఈర్ష్యతో, అనగా ప్రజలను వారి యొద్దనుండి ఆయన ఆకర్షించుకుంటాడనే భయముతో ఆయనను చంపేశారు. ఆయన రాజు కాకూడదని వారి యొక్క ప్రయత్నము. అయితే చివరికి ఆయన ఏమీ కాకూడదని వారు అనుకున్నారో ఆయన అదే అయ్యాడు.

"యోసేపు ఐగుప్తు బానిసత్వములో తన తండ్రి కుటుంబమునకు రక్షకుడయ్యాడు. అంత మాత్రాన తన సహోదరులు అతనియెడల చేసిన అపరాధమును బట్టి వారి అపరాధ భారము తగ్గలేదు. క్రీస్తు యొక్క శత్రువులు ఆయనను సిలువ వేసి చంపిరి. అయితే ఆ చర్యవలన ఆయన మానవ జాతికి విమోచకుడయ్యాడు. పతనమైన మానవులకు రక్షకుడయ్యాడు. సర్వలోకానికి రాజు అయ్యాడు. అయితే ఆయనను చంపిన వారి దోషము బహు ఘోరమైనదై యున్నది. అయితే దేవుని అనుగ్రహమువలన తన మహిమ కొరకు మానవ జాతి యొక్క మేలు కొరకు దేవుడు ఆ సంఘటనలను తన స్వాధీనమందుంచుకున్నాడు.

తన సొంత సోదరులే యోసేపును విగ్రహారాధికులకు అమ్మివేసినట్లు, క్రీస్తు తన శత్రువులకు అమ్మివేయబడెను. యోసేపును అన్యాయముగా నిందించారు. ఆయనకున్న సుగుణములను బట్టి యోసేపును చెరసాలలో వేసారు. క్రీస్తును కూడా తృణీకరించారు. నీతిని బట్టి తిరస్కరించారు. ఎట్టి నేరము చేయకపోయినా అబద్ధ సాక్ష్యములతో మరణ శిక్ష వేసారు. –ఎలెన్ జివైట్, పితరులు మరియు ప్రవక్తలు పుటలు 239–240.

## చర్చనీయాంశములు

1. యాకోబు మరణించగానే, యోసేపు సోదరులు యోసేపు కక్ష సాధిస్తాడని భయపడ్డారు. ఈ విధముగా ఆలోచించుటకు వారి దోషమే వెంటాడుతున్నదనుటకు కారణమేమి? నేరస్తులను క్షమించే బుద్ధి యోసేపు నుండి ఎట్లు నేర్చుకొనగలము?

2. యేసు జీవితానికి యోసేపు జీవితానికి మధ్యగల సాదృశ్యములేమిటి?

3. దేవునికి మన భవిష్యత్తు పూర్తిగా తెలిసినా, తీసుకునే నిర్ణయాలు, మన స్వేచ్ఛాచిత్తము మీద ఆధారపడియుంటాయి. వీటిని ఎట్లు ఒక దానితో ఒకటి సమాధానపడునట్లు చేయగలము?

❖❖❖

## పెద్దల సబ్బాతుబడి పాఠములు

# 2022 మూడవ త్రైమాసము

## క్రీస్తుతో కొలిమిలో

"క్రీస్తును అప్పగించుకొనిన క్రైస్తవులముగా మనము ఎందుకు బాధలను అనుభవిస్తున్నాము అనే ప్రశ్న చాలామందికి ఎదురవుతూ ఉంటుంది. క్రీస్తు కూడా బాధలకు అతీతుడేమీ కాదు. దేవుడు మనలను విడిచినందున మనకు నొప్పి, బాధ నష్టము కలుగుచున్నాయని అర్థము కాదు. ఆయనయందు మన నమ్మకమును బలపర్చుకొనవచ్చును. మనము మన ఆ పరలోకపు తండ్రి యొద్దకు చేరుటకు ఈ పరీక్షలు అవసరమే. అప్పుడు మనలో పరిపూర్ణమైన వినయము నింపబడుతుంది. మన స్వభావము మార్పు చెందుతుంది. అంతట స్వార్థమును జయించి క్రీస్తుతోను, పరిశుద్ధాత్మతోను సమ్మతితో జీవిస్తాము. శ్రమలు పడకుండా దేవుని ప్రజలలో పరిశుద్ధత ఏర్పడదు"–ఎలెన్ జివైట్, నేడు నా జీవితము, పుట 92.

## 1వ పాఠము : గొఱ్ఱెల కాపరి యొక్క వేదన

ఈ వారమునకు సంబంధించిన అంశములు

కంఠత వచనం "......................................" కీర్త 23:3

ఆదివారం : యాత్రకు మార్గదర్శకుడు : గొఱ్ఱెల కాపరి (కీర్త 23:1)

సోమవారం : యాత్రలో వివిధ ప్రదేశములు (కీర్త 23:3)

మంగళవారం : ప్రయాణములో ఎదురు చూడని ఆటంకములు-1 లోయ (కీర్త31:12)

బుధవారం : ప్రయాణములో ఎదురుచూడని ఆటంకము-2 వివిధ ఏర్పాట్లు (కీర్త 23:15).

గురువారం : యాత్రకు సంబంధించిన ఒక వాగ్దానము (కీర్త 23:6)

సంక్షిప్తముగా : మనము కొన్నిసార్లు అన్యాయమునకు గురికాబడుతుంటాము. మరణలోయలోనికి నెట్టబడుతూ ఉంటాము. (కీర్త 23) అయితే దేవుడు మనలను కాపాడునని వాగ్దానము చేయుచున్నాడు.

## 2వ పాఠం – పతనము

కంఠత వచనం "......................................" 1 పేతురు 4:12,13

ఆదివారం : ఎదురుచూడని విషయాలు (1పేతురు 4:12)

సోమవారం : సాతాను పెట్టే శ్రమలు (1పేతురు 5:8)

మంగళవారం : పాపము అనే కొలిమి (రోమా 1:8)

బుధవారం : శుద్ధి చేసే మూసలు (యిర్మియా 9:7)

గురువారం : శ్రమలో ఎదుగుట (2కొరింథి 12:7)

సంక్షిప్తముగా : మార్పు చెందుట కొరకు, అభివృద్ధి చెందుట కొరకు, మన ప్రవర్తన మెరుగుపడుట కొరకు, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనుటకు దేవుడు అనుమతిస్తాడు. కొన్ని సందర్భాలలో దేవుడు అనుమతించే శ్రమలు, సలసలకాగుచున్న నీటిలో పడినట్లు ఉంటుంది. అయితే క్రూరమైన పరీక్షకు బాధితులము కాదు. దేవుడు మన జీవితాలలో ఏవిధంగా పనిచేస్తాడో అర్థము చేసుకున్నచో మన బాధ్యతేమిటో అర్థమవుతుంది.

SEVENTH - DAY
ADVENTIST
CHURCH



SUBHAVAARTHA
TELEVISION

**బైబిల్ అంటే... కేవలం ఒక మతానికి లేదా ఒక విశ్వాసానికి పరిమితమైన గ్రంథం కాదు.**

# ఎడ్వెంటిస్టుల ప్రార్థనా పిలుపు

## ADVENTISTS PRAYER CALL MINISTRY

వాలంటీర్స్ / పాస్టర్లు సభ్యులను దర్శించు సమయమందు, వారి ప్రార్థనా విన్నపములను ఈ నంబర్ **9963467040** కి ఫోన్ చేసినచో వెంటనే వారి కొరకు ప్రార్థన చేయబడును

**ప్రార్థన సమయం :** ఉదయం 10 గంటల నుండి
సాయంత్రం 5 గంటల వరకు



పాస్టర్ షడ్రక్ సామ్యేల్ గారిచే "లేఖనాలు పరిశోధించుడి"
కార్యక్రమము ప్రతి సోమవారం సా॥ గం॥ 7.30 ని॥ల
నుండి గం॥ 8.30 ని॥ల వరకు. సెల్ : 09444448864



పాస్టర్ జి.ఎలీషారావు గారు
సెల్ : 9491708701

## "దేవుని నిజమైన వెలుగు"

కార్యక్రమము ప్రతి శనివారం
ఉ॥ 7 గం॥ల నుండి
ఉ॥ 7.30 గం॥ల వరకు



పాస్టర్ విజయ్ చెరుకూరి గారు
సెల్ : 7093131171



**డా॥ శరత్ బాబు గారిచే "కడవరి కాలం" కార్యక్రమము**
ప్రతి సోమవారం సా॥ 6 గం॥ల నుండి 6.30 ని॥ల వరకు
ప్రతి శుక్రవారం(తెల్లవారుజామున) ఉ॥ 2.30 ని॥ల నుండి 3 గం॥ల వరకు
సెల్ : 080 - 55259395

పై వర్తమానములు శుభవార్త టెలివిజన్ ఛానల్‌లో వీక్షించండి! ఆశీర్వాదాలు పొందండి!!



Pr. G. Elisha Rao
Cell :9491708701

## GOD'S TRUE LIGHT

*(English With Hindi Translation)*

**SUBHSANDESH TELIVISION**

*Every Thursday Morning 6:30 - 7 : 00*



Pr. Vijay Cherukuri
Cell :7093131171